పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




పసిడి మార్కెట్‌కు దసరా

చారిత్రక గరిష్ఠ స్థాయికి ధరలు

తులం 78,450గా నమోదు

› 7


శనివారం SATURDAY 5.10.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 10+12 Pages: 10+12 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 101 ‖ వెల (Price) రూ.6.50 | తదియ

శనివారం, సూర్యోదయం: 6-07, సూర్యాస్తమయం: 6-01. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్లపక్షం తిథి: తదియ పూర్తి. నక్షత్రం: స్వాతి రాత్రి 9-33 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 3-46 నుంచి తెల్లవారుజామున 5-33 వరకు. రాహుకాలం: ఉదయం 9-06 నుంచి ఉదయం 10-35 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-07 నుంచి ఉదయం 7-42 వరకు. అమృతకాలం: పగలు 11-40 నుంచి పగలు 1-28 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




రుణమాఫీ, రైతు భరోసా మోసంపై జగిత్యాల కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్న రైతులు

# ఢిల్లీలో తేల్చుకుంటం



తొర్రూరు రైతు ధర్నాలో మాట్లాడుతున్న హరీశ్‌రావు. చిత్రంలో బీఆర్‌ఎస్ నేతలు ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్, సిరికొండ, పోచంపల్లి, పల్లా, రావుల, కవిత తదితరులు

- దసరాలోగా అందరికీ మాఫీ చేయాల్సిందే
- వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు ఏమైంది?
- మంత్రులు, ఎమ్మెల్యేలను నిలదీయాలి
- రేవంత్.. మొనగాడు కాదు మోసగాడు! 70% మంది రైతులకు రుణమాఫీ కాలేదు
- వరద బాధితులకు ఇచ్చిన హామీ ఏమైంది?
- బతుకమ్మ చీరలు బాగాలేవని అన్నవ్.. రూ.500 ఇస్తానన్నవ్.. ఏమాయె?
- తొర్రూరు రైతు మహాధర్నాలో హరీశ్‌రావు

## రాహుల్ ఇంటిని ముట్టడిస్తాం

'రేవంత్‌రెడ్డికి రైతులు, ప్రజలంటే పట్టింపు లేదు. రుణమాఫీ మీద తొలి సంతకం అన్నడు. దేవుళ్ల మీద ఒట్టు పెట్టి మాట్లాడిండు. అంతా మోసమే. రైతుబంధు, రుణమాఫీ, పింఛన్లు, మహాలక్ష్మి అన్నీ చేస్తానన్నడు. ఇప్పుడు సప్పుడు లేదు. దసరాలోపు రైతులందరికీ 2 లక్షల వరకు షరతుల్లేకుండా రుణమాఫీ చేయకుంటే, ఢిల్లీలో రాహుల్‌గాంధీ ఇంటి ముందు ధర్నా చేస్తం. వరంగల్ రైతు డిక్లరేషన్ సంగతేందని నిలదీస్తం. › 2

- తొర్రూరు ధర్నాలో హరీశ్‌రావు

## నమ్మించి.. వంచించారు.!

వరంగల్‌లో ఫార్మా విద్యార్థిపై గ్యాంగ్‌రేప్.. ముగ్గురి అరెస్ట్

ప్రేమను తిరస్కరించిందని పగబట్టి దారుణం

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పెండ్లి పేరుతో యువతిపై అఘాయిత్యం

జనగామలో ఇద్దరు బాలికలపై లైంగికదాడి › 2








# సింహంలా పోరాడతా

నా కుటుంబాన్ని రక్షించుకోవడం నా కర్తవ్యం

మద్దతిచ్చిన సినీ పరిశ్రమకు ధన్యవాదాలు

వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు.. ఇది వ్యక్తిగతం కాదు

మంత్రి హద్దులు దాటి అనుచితంగా మాట్లాడారు

సమంతకు క్షమాపణ చెప్తారు.. మా సంగతేంది?

సురేఖ క్షమాపణ చెప్పినా వదిలే ప్రసక్తే లేదు

ఇప్పటికే ఆమెపై కోర్టులో క్రిమినల్ కేసు పెట్టిన

రూ.100 కోట్లకు పరువు నష్టం దావా వేస్తా..

మీడియా ఇంటర్వ్యూలో అక్కినేని నాగార్జున

హైదరాబాద్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ) : 'మంత్రి కొండా సురేఖ హద్దుదాటి మాట్లాడారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు.. ఆమె వ్యాఖ్యలతో మా పరువు, ప్రతిష్ఠ దెబ్బతిన్నది. మేం చిత్రపరిశ్రమకు చెందినంత మాత్రాన మాపై ఎలాంటి వ్యాఖ్యలు చేసినా మెతకగా ఉంటామని అనుకోవద్దు. మాకు సురేఖ క్షమాపణ చెప్పినా కేసును ఉపసంహరించుకునే ప్రసక్తే లేదు.. అసలు అలాంటి అవకాశమే లేదు. మంత్రి సురేఖపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఇతర రాజకీయ నాయకులు మమ్మల్ని దూషించకుండా ఒక గట్టి హెచ్చరి కవుతుందని నేను ఆశిస్తున్నా' అని ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగార్జున తేల్చిచెప్పారు. 'నేను › 4వ పేజీలో

## రగులుతున్న అక్కినేని కుటుంబం

కొండా సురేఖ వ్యాఖ్యలపై తీవ్ర మనోవేదన › 4

# రేవంత్ తీరుపై పెద్దలు సీరియస్

## తెలంగాణలో ఏం జరుగుతున్నదని ఫైర్



తీవ్ర ఆగ్రహంతో రేవంత్‌కు హైకమాండ్ ఫోన్‌కాల్

రేపు ఢిల్లీలో సమావేశం.. కేకేతో సీఎం మంతనాలు

ఉత్తమ్‌కూ పెద్దల ఫోన్.. తాజా పరిణామాలపై చర్చ

తండ్రి కర్మకాండ ముగిశాక ఢిల్లీకి రావాలని సూచన

అమలకు ప్రియాంక ఫోన్.. అండగా ఉంటామని హామీ

నాగార్జునతో రాజీకి రాష్ట్ర కాంగ్రెస్ నేతల యత్నాలు

హైదరాబాద్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో రేవంత్‌రెడ్డి సర్కారు వ్యవహారశైలిపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్ అయినట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. ముఖ్యంగా దక్షిణాదిలో సినీ ప్రముఖులుగా పేరొందిన అక్కినేని ఫ్యామిలీపై మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పెద్దలు అగ్గిమీద గుగ్గిలమైనట్టు తెలుస్తున్నది. వారు నేరుగా ముఖ్యమంత్రికి ఫోన్ చేసి అక్షింతలు వేసినట్టు కాంగ్రెస్ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి. ఈ నెల 6న ఢిల్లీలో కేంద్ర హోంశాఖ నిర్వహించనున్న సమావేశానికి హాజరు › 4వ పేజీలో

# ముఖ్యమంత్రితో కేవీపీ ఢీ అంటే ఢీ



నర్మగర్భ చురకలతో రేవంత్‌కు లేఖ

నా నిబద్ధత గురించి ఒక కాంగ్రెస్ సీఎంకు నేనే చెప్పుకోవాల్సి రావడం బాధాకరం › 4

మూసీ ప్రాజెక్టు వైఎస్ ఆలోచనే.. పేదలకు నష్టం కలుగకూడదనే విరమించుకున్నం

రాష్ట్రాన్ని అప్పులపాలు చేయొద్దనే చేపట్టలేదు

నా ఇల్లు బఫర్‌జోన్‌లో ఉంటే నేనే కూల్చేస్తా

మార్కింగ్ పారదర్శకంగా జరగాలి: కేవీపీ





Blue Square: Sri Vallabha Motors, Karimnagar, Ph: 6309442224; Authorised Main Dealership: Sri Vasavi Motors, Mancherial, Ph: 8790903212; Branch: Sri Vallabha Motors, Karimnagar, Ph: 6309442224; Yamaha Bike Corner: Peddapalli, Ph: 9177793521; Huzurabad, Ph: 9440682515; Godavarikhani, Ph: 9390951620; Jagitial, Ph: 9908097310; Adilabad, Ph: 9866035100; Nirmal, Ph: 8790903212.